# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 05 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.26 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4






Dr. Prakash Jadav
Managing Director

Cell : 90000 05078
Off : 76720 05078

SRI VINAYAKA
SOLAR SYSTEMS

Future Depends on what 'U' do today

Web : solarvinayaka.com



1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.

SRI VINAYAKA
SOLAR SYSTEMS

Future Depends on what 'U' do today

1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.
Web : solarvinayaka.com

adani Solar · TATA POWER SOLAR · WAAREE · PREMIER ENERGIES · ANCHOR by Panasonic · swelect · SAATVIK GREEN ENERGY · vikram solar · onix



ఇంతవరకు మీరు విద్యుత్‌ని వాడుకొని బిల్లు కట్టినారు కానీ
ఇప్పుడు విద్యుత్‌ను ఉత్పత్తి చేసి మీరు కావల్సినంత వాడుకోవడం ద్వారా

**మీ బిల్ '౦' అవుతుంది**

మిగిలిన విద్యుత్ యూనిట్స్ గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా
**అదనపు ఆదాయం పొందవచ్చు.**

**78,000** సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 78,000 రూ॥ సబ్సిడీ

సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 30 సం॥ల ఉచిత విద్యుత్ **30**

**90%** సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 90% బ్యాంక్ లోన్ సందుపాయం

సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 5 సం॥ల సులభ వాయిదా పద్ధతి **5**

**మా సర్వీసెస్ :**

ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ గ్రిడ్ / ఆఫ్ గ్రిడ్ / హైబ్రిడ్
వ్యాపార సముదాయాలు / పరిశ్రమలు
సోలార్ వాటర్ హీటర్స్, సోలార్ వాటర్ పంప్స్
సోలార్ కంచె (ఫెన్సింగ్) నిర్మాణం.

### సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ అంటేఏమిటి?

సౌరశక్తి సూర్యుని నుండి స్వీకరించే విధానము పునరుత్పాదక శక్తి అంటారు. ఈ సూర్య శక్తిని ఉపయోగించు కోవడానికి మనం పైకప్పులపై లేదా ఏదైనా సాధ్యమయ్యే ప్రదేశాలలో సౌర ఫలకాలను వ్యవస్థాపించాలి.

### సోలార్ రూఫ్‌టాప్ ఎలా ఉపయోగపడుతుంది?

సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్‌లను ఇన్‌స్టాల్ చేయడం ద్వారా మనం సూర్యుడి నుండి DC కరెంట్‌ను అందుకుంటాము. DC ని AC కరెంట్‌గా మార్చగలిగితే (ఇన్వర్టర్ ద్వారా చేయవచ్చు) మనం ఈ కరెంట్‌ని మన రోజు వారీ విద్యుత్ సంబంధిత కార్యకలాపాలైన లైట్స్, ఫ్యాన్స్, గ్రైండర్, AC, రిఫ్రిజిరేటర్, వాటర్ హీటర్ మొదలైన వాటికోసం ఉపయోగించువచ్చు.

### సబ్సిడీకి ఎవరు అర్హులు?

డొమెస్టిక్ యూజర్లు లేదా వ్యక్తిగత ఇంటి యజమానులందరూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన సబ్సిడీకి అర్హులు!

### సౌరశక్తి డబ్బు ఆదా చేసేపథకమా?

అవును, ఇది ఖచ్చితంగా డబ్బు ఆదా చేసే పథకం! మీరు మీ మొదటి 5 సంవత్సరాల కరెంట్ బిల్లు పెట్టుబడి పెట్టగలిగితే, మీరు తదుపరి 25 సంవత్సరాల కరెంట్ బిల్లును ఆదా చేసుకోవచ్చు. మరియు సోలార్ ఇన్‌స్టాలేషన్ మొదటి నెల నుండి మీరు "0" కరెంట్ బిల్లు పొందుతారు.

### నాకు ఎంత సబ్సిడీ లభిస్తుంది?

1 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 30,000
2 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 60,000
3 KW - 10 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 78,000
పైన పేర్కొన్న స్లాబ్‌లు కేంద్ర ప్రభుత్వం మీ ఖాతా లోకి ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన! దానా అందింపచేస్తాయి.







నివాస్ న్యూస్

Contact : 90000 05078
9133935333






# నివాస్ న్యూస్
తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 05 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.26 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మంత్రి సీతక్క

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం






**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

ఆదివారం రోజున రాత్రి పది గంటలకు గోవిందరావుపేట మండల కేంద్రంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు, దనసరి అనసూయ సీతక్క విచ్చేసి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు వైద్యం మరియు మెడికల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయం నిధి పని చేస్తుంది అని, ఆరోగ్య శ్రీ లాంటి పథకాలతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందజేస్తుంది అని, ముఖ్యమంత్రి సహాయ నిధి కూడా మెడికల్ ఖర్చులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం నిజంగా హర్షణీయం అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, పేద ప్రజల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో మొత్తం 14 మంది లబ్ధి దారులకు 7 లక్షల 39 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా కార్మిక శాఖా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సూరపనేని నాగేశ్వర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య తో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## అమరావతి జిల్లాల పునర్విభజనపై నేడు మంత్రివర్గ ఉపసంఘంతో మరోసారి సీఎం చంద్రబాబు భేటీ.




**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 25**

మార్కాపురం, మదనపల్లెతో పాటు రంపచోడవరం జిల్లా ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్.. జిల్లాల సరిహద్దుల మార్పు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై పలు సూచనలు చేసిన సీఎం చంద్రబాబు. సీఎం చంద్రబాబు సూచనలకు అనుగుణంగా నేడు మరోమారు సమావేశం.

## మంగళవారం రోజుఅయోధ్య రామమందిరానికి ప్రధాని మోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొననున్న మోదీ ఉ.10 గంటలకు సప్త మందిరాన్ని సందర్శించనున్న మోదీ అయోధ్య బాలరాముడికి ప్రత్యేక పూజలు చేయనున్న ప్రధాని మ.12 గంటలకు రామమందిరంపై జెండా ఎగరేయనున్న మోదీ అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం


## అమరావతి జిల్లాల పునర్విభజనపై నేడు మంత్రివర్గ ఉపసంఘంతో మరోసారి సీఎం చంద్రబాబు భేటీ.

**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 25**

మార్కాపురం, మదనపల్లెతో పాటు రంపచోడవరం జిల్లా ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్.. జిల్లాల సరిహద్దుల మార్పు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై పలు సూచనలు చేసిన సీఎం చంద్రబాబు. సీఎం చంద్రబాబు సూచనలకు అనుగుణంగా నేడు మరోమారు సమావేశం.


## జీహెచ్ఎంసి విస్తీర్ణకు సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ ఆమోదం!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధ్యక్షతన మంగళవారం ఉదయం సచివాలయంలో జరిగిన సుదీర్ఘ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర లభించింది. నాలుగు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో జీహెచ్ఎంసీ విస్తరణ, విద్యుత్ రంగ సంస్కరణలు, క్రీడా, విద్య రంగ అభివృద్ధి వంటి పలు అంశాలపై కేబినెట్ విపులంగా చర్చించింది. నిర్ణయాలు తీసుకుంది.

1. మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం!

హైదరాబాద్ పట్టణీకరణ వేగం పెరుగుతున్న నేపథ్యంలో రాజధాని పరిసర ప్రాంతాలను ఒకే పట్టణ పరిపాలన కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్డు , వెంట ఉన్న 27 మున్సిపాలిటీలు/మున్సిపల్ కార్పొరేషన్లు జీహెచ్ఎంసీతో విలీనం కానున్నాయి.

పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయం జాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ జీహెచ్ఎంసీలో వీలినం అవ్వనున్నాయి.

విలీనం తర్వాత.. జీహెచ్ఎంసీ పరిధి భారీగా విస్తరించనుం ది. జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉ ంటుంది. కొత్త ప్రాంతాలకు అదనపు నిధులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పౌరసేవల విస్తరణకు అవకాశాలు ఉంటాయి.

2. విద్యుత్ రంగంలో కీలక సంస్కరణలు!

రాష్ట్రంలోని పెరిగిపోతున్న విద్యుత్ డిమాండ్, డిస్కంల నష్టాల నేపథ్యంలో క్యాబినెట్ ప్రధాన నిర్ణయాలు తీసుకుంది.



ప్రస్తుతం ఉన్న టి ఎస్ ఎస్ పి డి సి ఎల్, టీఎస్ ఎన్ పి డి సి ఎల్, పై పేరుకుపోయిన రూ. 59,671 కోట్ల నష్ట భారం తగ్గించేందుకు ప్రభుత్వం జనవరి 2026 కల్లా మూడో డిస్కంను ఏర్పాటు చేయనుంది. మెట్రో వాటర్ బోర్డు వంటి రంగాలకు విద్యుత్ సరఫరా బాధ్యతలను ఈ కొత్త డిస్కం తీసుకోనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉ చిత విద్యుత్

3. సోలార్ / థర్మల్ ప్రాజెక్టులకు గ్రీన్ లైట్

రాష్ట్రంలో 3,000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు కోసం టెండర్లు ఆహ్వానించనున్నారు. అదే విధంగా రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం లభించింది. పాల్వాంచ, మక్తల్ ప్రాంతాల్లో కొత్త ప్లాంట్ల అవకాశాలు పరిశీలించనున్నారు. కొత్త పరిశ్రమలు తమకావస రమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

## నేడు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

నేడు తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమా వేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన తేదీలను మంత్రివర్గంలో ఖరారు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలను ముందుగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఉదయం 11 గంటలకు జరగనున్న క్యాబినెట్ సమావేశం కీలక చర్చలకు వేదిక కానుంది. ముఖ్యంగా విద్యుత్ రంగానికి సంబం ధించిన పలు అత్యవసర అంశాలను మంత్రి వర్గం విస్తృతంగా పరిశీలించ నుంది. రాష్ట్రంలో కొత్త డిస్కమ్ ఏర్పాటు, విద్యుత్ సంస్థల ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న అప్పులు, నష్టాలు, అలాగే భారీగా పెరిగిన సింగరేణి బొగ్గు ధరల ప్రభావం వంటి అంశాలు సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశముంది. గ్రేటర్ హైదరాబాదులో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థను వేగంగా విస్తరించడం, భవిష్యత్తు డిమాండ్ తీర్చేందుకు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల ఏర్పా టు వంటి ప్రతిపాదనలపై కూడా సమీక్ష జరుగు తుంది. ఇంధన విధానం అమలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, భవిష్యత్





విద్యుత్ అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాల ప్రణాళికలను మంత్రివర్గం పరిశీలించే అవకాశం ఉంది. అదనంగా, గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల తుది నిర్ణయాలకు సంబంధించిన అంశాలు క్యాబినెట్ అజెండాలో ఉండనున్నట్లు సమాచారం. ఈరోజు సమావేశం రాష్ట్ర పరిపాలనా దిశలో కీలక నిర్ణయాలకు పునాది వేయొచ్చని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.












# పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత షూస్ పంపిణీ










**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి PSR చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత షూస్ పంపిణి లో భగంగా ఈరోజు ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణ పురం (కొత్తూరు) గవర్నమెంట్ స్కూల్ నందు పొంగులేటి శ్రీనన్న టీమ్ సభ్యులతో కలిసి తోట చిన్న వెంకటరెడ్డి గారు షూస్ పంపిణి చేసారు. ఈ కార్యాక్రమం లో గ్రామ పెద్దలు తోట సంజీవ రెడ్డి గారు, చిదుముల పెద్ద వెంకటరెడ్డి గారు, చిదుముల వెంకటరెడ్డి గారు, టెలికామ్ అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ రంజిత్ నాయక్ గారు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మిలిటెంట్ పోరాటాలకు సన్నద్ధం అవ్వాలి : సిఐటియు జిల్లా నేతలు

## స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం:సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగాని బ్రహ్మాచారి




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగాని బ్రహ్మాచారి అన్నారు. మంచి కంటి భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ 23, 24 తేదీలలో మణుగూరులో జరిగిన సిఐటియు 4వ జిల్లా మహాసభలు విజయవంతమయ్యాయని, 375 మంది ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. ఈసీఐ హాస్పిటల్ ఏర్పాటు, పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి,కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత,టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.బొగ్గు పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందన్నారు.నవభారత్ సహా పరిశ్రమలు ఇతర రాష్ట్రాల యువతను తీసుకువస్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు.డైలీవేజ్ కార్మికుల జీతాలు తగ్గించడం, బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు లో అవినీతిని సిఐటియు ఎత్తిచూపిందని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.మహాసభల్లో 45 మంది నూతన కమిటీ సభ్యులు, 16 మంది జిల్లా ఆఫీస్ బేరర్స్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏజే రమేష్,జిల్లా అధ్యక్షులుగా కే బ్రహ్మాచారి, కోశాధికారిగా జి.పద్మ, ఉపాధ్యక్షులుగా పిట్టల అర్జున్,గద్దల శ్రీనివాస్,దొడ్డ రవికుమార్,బి వెంకటరాజు, ఈసం వెంకటమ్మ.సహాయ కార్యదర్శులుగా..కే.సత్య, జీ.ధనలక్ష్మి,భూక్య రమేష్, విజయగిరి శ్రీనివాస్,వజ్జా సుశీల,బండారు శరత్, మాతంగి రాజేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# ఇవాళ గిరిజన భవన్, హైదరాబాద్‌లో జరిగిన సాధారణ కార్యవర్గ సమావేశం విజయవంతంగా ముగిసిన విషయాన్ని తెలియజేయడంలో ఆనందంగా ఉంది.



సమావేశంలో ముఖ్యంగా

డైరీ సూచనలు,

డైరీ ఆవిష్కరణ ఏర్పాట్లు,

సభ్యత్వ డ్రైవ్ కార్యచరణలు,

మరియు ఇతర సంస్థకు సంబంధించిన ప్రధాన అంశాలు ౧

స్పష్టంగా, సమగ్రంగా చర్చించబడినవి.

అలాగే, సమావేశంలో డైరీ కమిటీ ఏర్పాటు చేయబడింది. కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి:

డైరీ కమిటీ:

చైర్మన్ జాటోత్ హర్జీ నాయక్, డి ఈ ఎన్ పి డి సి ఎల్

కో చైర్మన్ బి. రవి, ఏ డి ఈ ఎన్ పి డి సి ఎల్

మెంబర్స్

బి. శ్రీనివాస్, ఏ ఈ

బి. బాలూ, ఎల్ ఐ

బి. నాగరాజు, సబ్ ఇంజనీర్

బి. విజయ్ కుమార్,

మురళీధర్,

బి. సుధాకర్,

యు. నర్సింహా,

సమావేశ సందర్భంలో, కంపెనీ ప్రెసిడెంట్ హర్జీ జాటోత్ మరియు కంపెనీ కార్యదర్శి ఏ. శ్రీరామ్ నాయక్ ,ఎస్టి అసోసియేషన్ సభ్యులకు

రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్లు మరియు ప్రమోషన్ పోస్టింగ్స్ విజయవంతంగా ఏర్పాటు చేయడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఘనంగా ఫెలిసిటేట్ చేయబడినారు అన్ని రీజినల్ బాడీ మరియు కంపెనీ బాడీ సభ్యులు చురుకుగా పాల్గొని విలువైన సూచనలు అందించ

# మాగనూరు మండల కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ.

## మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలో మంత్రి ఆదేశానుసారం చీరల పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్, చక్రపాణి రెడ్డి, ఎం లక్ష్మయ్య, ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ రాజు ,నరసింహారెడ్డి,డి . సత్యనారాయణ,యూ.కృష్ణయ్య, వాకిటి శ్రీనివాసులు, బీవీఎన్ నరేష్ మరియు ఐకెపి సిబ్బంది మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# బ్యాంకులలో, ఎటిఎం ల వద్ద లావాదేవీలు చేసే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి:

## సీఐ శివ శంకర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్. ఐపీఎస్.




నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట సీఐ శివ శంకర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు లు నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ బ్యాంకుల వద్ద, ఎటిఎం ల వద్ద ఉన్న ప్రజలను, బ్యాంకు అధికారులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బ్యాంకుల వద్ద కస్టమర్లు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ డ్రా చేసుకొని ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... బ్యాంకులలో, ఏటీఎంలో వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, ఇంటికి తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసితప్పించుకోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సీఐ తెలిపారు.

# అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదేశాలతో బాలికల ఆశ్రమ పాఠశాల డార్మిటరీ పరిశీలన:ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్

**నివాస్ న్యూస్ అశ్వారావుపేట**

అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఎ ఈ ప్రసాద్‌తో కలిసి బాలికల ఆశ్రమ పాఠశాల డార్మిట్టరీని సందర్శించారు. దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత డార్మిట్టరీని తొలగించి కొత్త డార్మిట్టరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. అలాగే అశ్వారావుపేట లోని ఎస్ టి హాస్టల్ డార్మిట్టరీకి కూడా అభివృద్ధి ప్రతిపాదనలు ఇచ్చినట్లు గిరిజన సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. తరువాత సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో గిరిజన ఇంజనీరింగ్ శాఖ, భద్రాచలం ఆధ్వర్యంలో నిర్మించిన అంగన్వాడీ భవనం ప్రారంభోత్సవంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



మధుకర్, డి ఈ బాపనయ్య, ఏ ఈ లు యశ్వంత్, సుబ్బరాజు తో పాటు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ ఆదర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాగమయి చేతుల మీదుగా పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం గిరిజన ఇంజనీరింగ్ అధికారులు ఎమ్మెల్యే రాగమయి ను శాలువాతో సన్మానించారు.

# భీమవరంలో విజిలెన్స్ తనిఖీలు

భీమవరం : భీమవరం ఇండిస్ట్రియల్ ఏరియాలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా విజిలెన్స్ ఎస్పి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సూర్యతేజ ఫుడ్స్ కంపెనీలో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతల అధికారుల బృందం తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన కెమికల్స్, రసాయనాలు, ఆహార పదార్థాలను గుర్తించారు. ఐస్ క్రీమ్ తయారీలో నాసిరకమైన రసాయనాలు, ఫ్లేవర్స్ ఉపయోగిస్తున్నారని సమాచారంతో అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఇండిస్ట్రియల్ ఏరియాలో బ్లూ బెర్రీ సూర్యతేజ ఫుడ్స్ కంపెనీపై విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ తయారీ కేంద్రంలో అధికారులు ఐస్ క్రీమ్స్ తయారీ కోసం ఉపయోగించే కాలం చెల్లిన ఫుడ్ ఫ్లేవర్‌లను గుర్తించారు.

# పాల్వంచ - కిన్నెరసాని రహదారి దుస్థితి: కరకవాగు వద్ద గోతులు, నిల్వ నీరు - ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండి కిన్నెరసాని వైపు వెళ్లే ప్రధాన రహదారి గత కొంతకాలంగా ప్రమాదకరంగా మారింది. కరకవాగు ప్రాంతంలో రోడ్డంతా గుంటలు, నీటి నిల్వలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తోంది.

కిన్నెరసాని వెళ్లే పర్యాటకులకు కూడా ఇబ్బందులే

కిన్నెరసాని జలాశయం, వన్యప్రాణి అభయారణ్యం ఇతర పర్యాటక ప్రాంతాలకు వెళ్లే సందర్శకులు ఈ మార్గం ద్వారానే ప్రయాణించాల్సి రావడం వల్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంతలతో నిండిన రహదారిపై ప్రయాణం మరణ మృత్యువుతో సరిసమానంగా ఉందని వారు చెబుతున్నారు.

రహదారి వెంటనే మరమ్మతు చేయాలని ప్రజల డిమాండ్

స్థానిక ప్రజలు, వాహనదారులు కలిసి వెంటనే చర్యలు తీసుకొని రహదారిని మరమ్మతు చేయాలని అధికారులను కోరుతున్నారు. రోడ్డు మరమ్మతు జరిగే వరకు ప్రమాదాలు నివారించేందుకు తాత్కాలిక చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.



# సీరోలు,మరిపెడ పోలీస్ స్టేషన్ లను సందర్శించిన

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్



మహబూబాబాద్ జిల్లా నవంబర్ 25 (నివాస్ న్యూస్): ఎస్పీ డా శబరీష్ మంగళవారం రోజున మహబూబాబాద్ జిల్లా పరిధిలోని సీరోల్, మరిపెడ సర్కిల్, మరిపెడ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. మరిపెడ కొత్త పోలీస్ భవన నిర్మాణ పనులు పరిశీలించారు. ఆయా పోలీస్ స్టేషన్స్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ బయట లోపట పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరల గురించి పెండింగ్ కేసుల గురించి వివరాలు ఆరతీశారు. రాబోయే గ్రామపంచాయితీ ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలన్నారు. బౌగోలిక మ్యాప్ ద్వారా మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి అని విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యత్మక గ్రామాల గురించి అడిగి శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాల వివరాలు వాటి పనితీరు తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం పలు రికార్డులను, ఫైల్లను పరిశీలించి సూచనలు చేసారు. సిబ్బందితో మాట్లాడి వారికీ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ద వాహించాలని అన్నారు. ఎస్పీ వెంట మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్, మరిపెడ ఎస్.ఐ విరభద్రం, సీరోల్ ఎస్.ఐ సంతోష్ అధికారులు సిబ్బంది ఉన్నారు

# ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ



మహబూబాద్ జిల్లా సీరోల్ నవంబర్ 25 (నివాస్ న్యూస్): మండల చింతపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత చీరలను గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు చల్లా రాధిక,కార్యదర్శి జెర్రిపోతుల వెంకటమ్మ,సిసి సులోచన,ఉప కోశాధికారి గందసిరి ఎల్లమ్మ, సిఎ సునీత, పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీ, డ్వాక్రా సంఘాల మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బంజారాల భవిష్యత్తు కార్యాచరణ




**న్యూఢిల్లీ నవంబర్ 25 న్యూస్**

తెలంగాణలో బంజారాల మీద జరుగుతున్న అసత్య ప్రచారాల మీద మరియు బంజారాల అస్తిత్వంపై కొందరు చేస్తున్న ఆరోపణలను త్రిప్పి కొట్టడానికి తెలంగాణ నుండి కొంతమంది మేధావి వర్గం దేశ రాజధాని ఢిల్లీలో భవిష్యత్ కార్యాచరణకై సమావేశం అవడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ బంజారాల రిజర్వేషన్ ప్రదాత అయినా తెలంగాణ బంజారా గాంధీ రవీంద్ర నాయక్ గారు మరియు తెలంగాణ సైన్యం పార్టీ అధినేత భానోత్ ప్రేమ్ నాయక్(బిపిఎన్) పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో భవిష్యత్తులో బంజారాల అస్తిత్వం కొరకు చేయవలసిన ఉద్యమాలపై సుదీర్ఘ చర్చ అనంతరం రవీందర్ నాయక్ గారు మరియు ప్రేమ నాయక్ భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగింది

# పలుచోట్ల రైతన్నా మీకోసం

మొగల్తూరు : రైతులను రాజులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. 'రైతన్నా మీ కోసం' కార్యక్రమం మండలంలోని రామన్నపాలెం, కేపీ పాలెం, పేరుపాలెం గ్రామాల్లోని రైతులతో నాయకర్, నరసాపురం టిడిపి ఇన్ఛార్జి పొత్తూరి రామరాజు కలిసి మాట్లాడారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం, సాటిలైట్ టెక్నాలజీ ద్వారా పంటల పర్యవేక్షణ, రైతులకు అందిస్తున్న పథకాల వివరాలను రైతులకు తెలియజేశారు. సర్పంచులు బందెల ఎలీషా, అందె వెంకటలక్ష్మి, పేరుపాలెం వెంకన్న, సొసైటీ చైర్పర్సన్ నిప్పులేటి తారక రామారావు, నాయకులు గుబ్బల నాగరాజు, మేకల పరుశురామ్ ఉన్నారు. పెనుమంట్ర: కూటమి ప్రభుత్వం రైతులకు లబ్ధి కలిగించడం కోసం రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టిందని మండల తహశీల్దార్ వై. రవికుమార్ అన్నారు.

# ఉమ్మడి గొందిగూడెం గ్రామ పంచాయతీ సీసీ రోడ్డుకు శకుస్థాపన: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## ఏ హెచ్ ఎస్ గొందిగూడెం ను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్



**నివాస్ న్యూస్ అశ్వాపురం**

ఉమ్మడి గొంది గూడెం గ్రామ పంచాయతీ సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు . నిత్యం ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పాయం అన్నారు. అనంతరం అశ్వాపురం మండలం పరిధిలోని గొంది గూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశానుసారం గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాంద్ర మధుకర్ సందర్శించారు. పాత భవనం డిస్మెటల్ గురించి, మైదానం మరియు హాస్టల్ మరియు పాఠశాల భవన మరమ్మతుల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోడిగా రామారావు తో చర్చించారు. ఎమ్మెల్యే మరియు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐఏఎస్ ఆదేశాలతో గిరిజన సంక్షేమ శాఖలో భవన నిర్మాణ పనులు రోడ్డుని మన పనులు బ్రిడ్జి, కల్వర్టు పనులు ప్రజల సౌకర్యం త్వరితగతిన పూర్తి చేస్తున్నామని ఆయన అన్నారు.

# చిన్నారుల ముందే అశ్లీల నృత్యం... హెూంగార్డును సస్పెండ్ చేసిన కృష్ణా జిల్లా ఎస్పీ

**ప్రైవేట్ వేడుకలో అశ్లీల నృత్యం చేసిన కృష్ణా జిల్లా హెూంగార్డు**
**సోషల్ మీడియాలో వీడియో వైరల్ కావడంతో వెలుగులోకి ఘటన**
**క్రమశిక్షణారాహిత్యం కింద హెూంగార్డు అజయ్ కుమార్పై వేటు**
**సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**



**కృష్ణ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:**

ఓ ప్రైవేట్ వేడుకలో అశ్లీల నృత్యం చేసిన హెూంగార్డుపై కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కఠిన చర్యలు తీసుకున్నారు. క్రమశిక్షణ ఉల్లంఘన కింద అతడిని సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వివరాల్లోకి వెళితే.. కృష్ణా జిల్లాలో హెూంగార్డుగా పనిచేస్తున్న అజయ్ కుమార్ ఇటీవల ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. అక్కడ డీజే పాటలకు ఓ యువతితో కలిసి చిన్నారుల ఎదుటే అసభ్యకరంగా నృత్యం చేశాడు. ఈ దృశ్యాలను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్ అయింది. ప్రభుత్వ ఉద్యోగిగా, పోలీసు శాఖకు చెందిన వ్యక్తిగా యూనిఫామ్ గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

ఈ వీడియో ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వారు తీవ్రంగా స్పందించారు. దీనిపై విచారణకు ఆదేశించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, హెూంగార్డు క్రమశిక్షణను ఉల్లంఘించినట్లు నిర్ధారించారు. పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తక్షణమే అజయ్ కుమార్ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు...

# కిన్నెరసాని లో ఉచిత చీరలను పంపిణీ



**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసానీ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ ఏ పెద్దిబోయిన వెంకట నరసమ్మ, మమత, ధనలక్ష్మి, శ్రీలత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం.శుభాకాంక్షలు

## రాష్ట్ర. ఉపాధ్యక్షులు.పి ఈ టి బి గోపాలం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్. నియోజకవర్గం.తెలియజేస్తు, ఈ సందర్భంగా మీరు మీ వృత్తిలో రాణించి, సమాజంలోనవంబర్ 25, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే (వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం) పురస్కరించుకొని వ్యాయామ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తు, ఈ సందర్భంగా మీరు మీ వృత్తిలో రాణించి, సమాజంలో గౌరవం పొందాలని, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి, వివిధ క్రీడల్లో మెరుగైన శిక్షనిచ్చి, రాష్ట్ర జాతీయ స్థాయికి క్రీడలకు పంపాలని, అందుకు మీ కృషి, మీ పట్టుదల చాలా అవసరమని, మీరు మీ వృత్తిలో న్యాయం చేసి, తృప్తి చెందాలని మీతో మనవి చేయుచున్నాను.

ప్రభుత్వ పరంగా తెలంగాణలో క్రీడా రంగానికి, క్రీడాకారులకు ప్రోత్సాహం ఎక్కడ?

గత ప్రభుత్వము కోట్ల రూపాయలు వెచ్చించి , ప్రతి గ్రామంలోఊరు బయట క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. కానీ వాటికి ఇన్చార్జీలను నియమించలేదు. క్రీడా పరికరాలను అందజేయలేదు. ప్రస్తుతము ఆ క్రీడా ప్రాంగణాలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వము నూతన క్రీడా పాలసీని తీసుకొచ్చినది కానీ అన్ని ప్రాథమిక పాఠశాలలో పీఈటీలను నియమించలేదు. నిర్బంధ వ్యాయామ విద్యను ప్రవేశపెట్టలేదు. ఉన్నత పాఠశాలలో పీఈటీలు లేరు. జూనియర్ కళాశాలలో బీడీలు లేరు. చాలా పాఠశాలలకు గ్రౌండ్ లేదు. మరి మన రాష్ట్రం జాతీయ స్థాయి క్రీడలలో, ఒలంపిక్ క్రీడలలో పథకాలు ఎలా సాధిస్తుంది. నవంబర్ 25 వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే ద ఫాదర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా.హరి క్రోబక్ జన్మదిన అయినా నవంబర్ 25 ,1884 ఆయన "బక్ రూల్ బుక్" పుస్తకాన్ని రచించి,

1920 నవంబర్ 25 నుండి ఇండియాలో దానిని ఉపయోగంలోకి తెచ్చారు. ఆనాటి నుండి భారతదేశం లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే జరుపుకుంటున్నాము .కానీ మన రాష్ట్రంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే ను జరుపుటలేదు, వ్యాయామ ఉపాధ్యాయులను గౌరవించి, ప్రోత్సహించుటలేదు. మరి ఏ విధంగా ఒలంపిక్ క్రీడలలో మనం పథకాలు సాధిస్తాము, మన రాష్ట్రంలో నూతన క్రీడా పాలసీ సక్సెస్ కావాలంటే నిర్బంధ వ్యాయామ విద్యను ప్రవేశపెట్టాలి, అన్ని ప్రాథమిక పాఠశాలలో పీఈటీలను నియమించాలి, ప్రతి జిల్లాలో క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలి, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి వారికి కోచుల ద్వారా మెరుగైన శిక్షణ ఇవ్వాలి, మన రాష్ట్రంలో అనర్హులైన జిల్లా క్రీడా అధికారులను నియమించారు. జిల్లా క్రీడా అధికారులుగా ఏదైనా ఒక క్రీడలో ఎన్ ఐ ఎస్ చేసి ఉండాలి, ఎంపీఈడీ, పీహెచ్డీ, జాతీయ స్థాయిలో ఏదైనా క్రీడలో పాల్గొన్న వారిని మాత్రమే జిల్లా క్రీడా అధికారులుగా నియమిస్తే, వారు జిల్లాలో క్రీడలను పగటిబందిగా నిర్వహించి క్రీడలలో ప్రతిభ గల క్రీడా క్రీడాకారులను వెలికి తీస్తారు. కానీ రాష్ట్రంలో అనహరత కలిగిన క్రీడా అధికారులను నియమించారు, ఇది ఎంతవరకు సమంజసం. ప్రభుత్వము నూతన క్రీడా పాలసీలో గల నియమాలను గుర్తించి, క్రీడా రంగానికి, క్రీడాకారులను, క్రీడలలో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్న, మన మక్తల్ లో 2017లో మిని స్టేడియాన్ని నిర్మాణం చేపట్టి ఎనిమిది సంవత్సరాలు గడిచిన క్రీడాకారులకు అందుబాటులోనికి రాలేదు. ఈ మినీ స్టేడియాన్ని తొందర్లో అందుబాటులోనికి తెచ్చి ప్రతిభగల కోచులను నియమించి ,క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న. రాష్ట్రంలో కష్టపడి పని చేసే వ్యాయామ ఉపాధ్యాయులను గుర్తించి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే రోజున వారిని ప్రోత్సహించాలని, వారిని గౌరవిస్తే వారు వారి బాధ్యతలు చక్కగా నిర్వహిస్తారని, వ్యాయామ ఉపాధ్యాయులకు జాబ్ కాలండర్ ఇచ్చి ,ఏదైనా ఒక గేమ్ లో పిల్లలను జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగే విధంగా వారికి బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, జూనియర్ కళాశాలలో పిఈటిలను, పీడీలను వెంటనే ప్రత్యేక డీఎస్సీ ద్వారా నియమించి క్రీడలకు ప్రాణం పోయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న. గౌరవం పొందాలని, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి, వివిధ క్రీడల్లో మెరుగైన శిక్షనిచ్చి, రాష్ట్ర జాతీయ స్థాయికి క్రీడలకు పంపాలని, అందుకు మీ కృషి, మీ పట్టుదల చాలా అవసరమని, మీరు మీ వృత్తిలో న్యాయం చేసి, తృప్తి చెందాలని మీతో మనవి చేయుచున్నాను.

ప్రభుత్వ పరంగా తెలంగాణలో క్రీడా రంగానికి, క్రీడాకారులకు ప్రోత్సాహం ఎక్కడ?

గత ప్రభుత్వము కోట్ల రూపాయలు వెచ్చించి , ప్రతి గ్రామంలోఊరు బయట క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. కానీ వాటికి ఇన్చార్జీలను నియమించలేదు. క్రీడా పరికరాలను అందజేయలేదు. ప్రస్తుతము ఆ క్రీడా ప్రాంగణాలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వము నూతన క్రీడా పాలసీని తీసుకొచ్చినది కానీ అన్ని ప్రాథమిక పాఠశాలలో పీఈటీలను నియమించలేదు. నిర్బంధ వ్యాయామ విద్యను ప్రవేశపెట్టలేదు. ఉన్నత పాఠశాలలో పీఈటీలు లేరు. జూనియర్ కళాశాలలో బీడీలు లేరు. చాలా పాఠశాలలకు గ్రౌండ్ లేదు. మరి మన రాష్ట్రం జాతీయ స్థాయి క్రీడలలో, ఒలంపిక్ క్రీడలలో పథకాలు ఎలా సాధిస్తుంది. నవంబర్ 25 వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే.ద ఫాదర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా హరి క్రోబక్ జన్మదిన అయినా నవంబర్ 25 ,1884 ఆయన "బక్ రూల్ బుక్" పుస్తకాన్ని రచించి,

1920 నవంబర్ 25 నుండి ఇండియాలో దానిని ఉపయోగంలోకి తెచ్చారు. ఆనాటి నుండి భారతదేశం లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే జరుపుకుంటున్నాము .కానీ మన రాష్ట్రంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే ను జరుపుటలేదు, వ్యాయామ ఉపాధ్యాయులను గౌరవించి, ప్రోత్సహించుటలేదు. మరి ఏ విధంగా ఒలంపిక్ క్రీడలలో మనం పథకాలు సాధిస్తాము, మన రాష్ట్రంలో నూతన క్రీడా పాలసీ సక్సెస్ కావాలంటే నిర్బంధ వ్యాయామ విద్యను ప్రవేశపెట్టాలి, అన్ని ప్రాథమిక పాఠశాలలో పీఈటీలను నియమించాలి, ప్రతి జిల్లాలో క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలి, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి వారికి కోచుల ద్వారా మెరుగైన శిక్షణ ఇవ్వాలి, మన రాష్ట్రంలో అనర్హులైన జిల్లా క్రీడా అధికారులను నియమించారు. జిల్లా క్రీడా అధికారులుగా ఏదైనా ఒక క్రీడలో ఎన్ ఐ ఎస్ చేసి ఉండాలి, ఎంపీఈడీ, పీహెచ్డీ, జాతీయ స్థాయిలో ఏదైనా క్రీడలో పాల్గొన్న వారిని మాత్రమే జిల్లా క్రీడా అధికారులుగా నియమిస్తే, వారు జిల్లాలో క్రీడలను పగటిబందిగా నిర్వహించి క్రీడలలో ప్రతిభ గల క్రీడా క్రీడాకారులను వెలికి తీస్తారు. కానీ రాష్ట్రంలో అనహరత కలిగిన క్రీడా అధికారులను నియమించారు, ఇది ఎంతవరకు సమంజసం. ప్రభుత్వము నూతన క్రీడా పాలసీలో గల నియమాలను గుర్తించి, క్రీడా రంగానికి, క్రీడాకారులను, క్రీడలలో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్న, మన మక్తల్ లో 2017లో మిని స్టేడియాన్ని నిర్మాణం చేపట్టి ఎనిమిది సంవత్సరాలు గడిచిన క్రీడాకారులకు అందుబాటులోనికి రాలేదు. ఈ మినీ స్టేడియాన్ని తొందర్లో అందుబాటులోనికి తెచ్చి ప్రతిభగల కోచులను నియమించి ,క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న. రాష్ట్రంలో కష్టపడి పని చేసే వ్యాయామ ఉపాధ్యాయులను గుర్తించి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ డే రోజున వారిని ప్రోత్సహించాలని, వారిని గౌరవిస్తే వారు వారి బాధ్యతలు చక్కగా నిర్వహిస్తారని, వ్యాయామ ఉపాధ్యాయులకు జాబ్ కాలండర్ ఇచ్చి ,ఏదైనా ఒక గేమ్ లో పిల్లలను జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగే విధంగా వారికి బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, జూనియర్ కళాశాలలో పిఈటిలను, పీడీలను వెంటనే ప్రత్యేక డీఎస్సీ ద్వారా నియమించి క్రీడలకు ప్రాణం పోయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న.

# మహిళలకు ఇందిర మహిళ చీరలు, వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజ్ చెక్ లు పంపిణీ,

## ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

**మహబూబాబాద్, నవంబర్.25(నివాస్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగింది, కురవి మండల కేంద్రంలో ముఖ్య అతిదిగా ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొని డోర్నకల్ నియోజకవర్గంలో స్త్రీ నిధి రుణాలు 4కోట్ల 80 లక్షలు రూపాయలు బ్యాంకు లింకేజ్ రుణం 48 కోట్ల 89 లక్షల రూపాయలు,వడ్డీ లేని రుణాలు 2 కోట్ల 46 లక్షల రూపాయల చెక్ లు,

ప్రమాద భీమా ద్వారా కురవి మండలం నెరడ గ్రామానికి చెందిన లక్ష్మి అనే సభ్యురాలు భర్తకు మంజూరు అయిన 10 లక్షల రూపాయలు ప్రొసీడింగ్స్ అందజేశారు. సారు.డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు.


అయ్యగారి పల్లి కురవి గ్రామాల ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలు అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికార వర్గాలకు సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, బస్తాలు, గోడౌన్ సౌకర్యాలు లాంటి



అంశాలు పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.సి.ఓ వెంకటేశ్వర్లు,ఏఎంసీ చైర్మన్ సుధాకర్,,కురవి తహసీల్దార్ విజయ , ఎంపీడీవో వీరబాబు, ఎస్ హెచ్ ఓ సతీష్ , సీరోలు తహసిల్దార్ పున్నం చందర్ ,ఎంపీడీవో గౌస్ పాషా , శ్రీవీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి ,అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ దుర్గా రావు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప, కార్యదర్శి మౌనిక ,కోశాధికారి శారద ,సీసీలు రామారావు, ఉష ,సతీష్, వెంకట రమణ, ఇందిర, సులోచన, మంగమ్మ, స్త్రీ నిధి మేనేజర్ మారుతీ , అకౌంటెంట్ శోభ, ఆపరేటర్ జనని ,ఇతర అధికారులు,వీ.వో ఏ లు, గ్రామ సంఘం,ప్రతినిధులు,రైతులు ,స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఏసీబీ వలలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్



**మధిర నివాస్ న్యూస్ నవంబర్ 25**

ఓ భవన కార్మికుడు చనిపోతే అతని పేరు మీద వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష 30 వేల రూపాయల బిల్లు పాస్ చేసేందుకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ రూ 15 వేల లంచం డిమాండ్ చేశాడు. మృతుడి భార్య నుండి ఈరోజు 15 వేల లంచం ఖమ్మం రోడ్ లో మధిర చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె చందర్ తీసుకుంటుండగా ఏసిబి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న డిఎస్పి వై.రమేష్

# బెంగళూరులో అన్నమయ్య జిల్లా యువతి దారుణ హత్య..?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

కర్ణాటక రాజధాని బెంగ ళూరులో చదువుకుంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి దారుణ హత్యకు గురైంది. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం, బిక్కంగారిపల్లికి చెందిన దేవశ్రీ (21) అనే విద్యార్థిని హత్యకు గురైన ఘటన సోమవారం వెలుగు చూసింది.

ఉన్నత చదువులతో ఉజ్వల భవిష్యత్తును ఊహించుకున్న ఆ తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలింది.వివరాల్లోకి వెళితే.. రెడ్డప్ప,జగదాంబ దంపతుల కుమార్తె అయిన దేవశ్రీ బెంగళూరులోని ఆచార్య కళాశాలలో బీబీఏ నాలుగో సంవత్సరం చదువుతోంది. చదువు నిమిత్తం అక్కడే ఓ అద్దె గదిలో నివసిస్తోంది.

ఆమెకు సన్నిహితుడైన చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పెద్ద కొండ మర్రికి చెందిన ప్రేమ్ వర్ధన్, అనే యువకుడి ఆమెతో పరిచయం పెంచుకున్నాడు వారిద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు గాని నిందితుడు దేవశ్రీ అనే విద్యార్థినిని అత్యంత కిరాతకంగా హత్య చేశాడు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. దేవశ్రీ తలపై బలంగా మోది హత్య చేసినట్లు పోలీసులు గుర్తిం చారు. ఘటన అనంతరం నిందితుడు పరారయ్యాడు.

మదనాయనకహల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న ప్రేమ్ వర్ధన్ కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. చదువు పూర్తి చేసుకుని పట్టాతో ఇంటికి వస్తుందనుకున్న కుమార్తె విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుము న్నీరుగా విలపిస్తున్నారు.


# శాలిబండ పాతబస్తీలో భారీ అగ్ని ప్రమాదం!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

హైదరాబాద్ పాతబస్తీ శాలి బండ బ్లాక్ టవర్ పక్కన ఉన్న గోమతి ఎలక్ట్రానిక్ షాపులో బారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సోమవారం రాత్రి జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డట్లు తెలిసింది,ఒక కారు ద్విచక్ర వాహనం మంటలకు పూర్తి గా తగలబడిపోయాయి.. గోమతి ఎలక్ట్రానిక్స్ షాపు పక్కన ఉన్న లక్ష్మీ వస్త్ర దుకాణంలోకి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల ధాటికి పలు వాహనాలు దగ్ధమయ్యా యని లక్ష్మీ వస్త్రా యజ మాని ఆవేదన చెందారు. ఆరుగురికి గాయాలు కాగా..క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నా లు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నా రు. షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయని పోలీసులు భావిస్తున్నారు.

# హైదరాబాదులోని డివిజన్ల అభివృద్ధి.. ఒక్కో కార్పొరేటర్‌కు రూ.2కోట్లు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

హైదరాబాదులోని డివిజన్ల అభివృద్ధి.. ఒక్కో కార్పొరేటర్‌కు రూ.2కోట్లు హైదరాబాద్ లోని కార్పొరేటర్లకు ప్రభుత్వం భారీ శుభవార్త చెప్పింది. డివిజన్ల అభివృద్ధి కోసం కార్పొరేటర్లకు నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఒక్కో డివిజన్‌కు రూ.2 కోట్లు చొప్పున 150 డివిజన్లకు రూ. 300 కోట్లు కేటాయించింది.

# ఎస్‌కెఎస్‌డి విద్యార్థినులకు ప్రథమ స్థానం

తణుకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్(ఉమెన్) ఇంటర్ కాలేజియేట్ కమ్ యూనివర్సిటీ సెలక్షన్స్ ఈనెల 22వ తేదీన ఎస్‌వికెపి అండ్ డాక్టర్ కెఎస్.రాజు ఆర్ట్స్, సైన్సు డిగ్రీ కాలేజీ, పెనుగొండలో జరిగాయి. దీనిలో ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల విద్యార్థినులు ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యుఎల్ సుందరీబారు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుందరీబారు మాట్లాడుతూ.. పి.బిందుస్రవంతి, జి.అశ్వినిభవాని, టి.వినయదుర్గ, బి.శిరీష, డి.చంద్రలేఖలు గెలుపొందారన్నారు. అంతే కాకుండా ఆదికవి నన్నయ యూనివర్సిటీ తరపున డిసెంబరు 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు గీతమ్ యూనివర్సిటీ, విశాఖపట్టణంలో జరుగు సౌత్‌జోన్ టేబుల్ టెన్నిస్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనుటకు కళాశాల విద్యార్థినులు పి.బిందుస్రవంతి, టి.వినయదుర్గ, జి.అశ్వినిభవానిలు ఎంపికైయ్యారని తెలియజేశారు.

# బాలకృష్ణ సినిమా వేడుకకు చీఫ్ గెస్ట్ గా సీఎం రేవంత్ రెడ్డి!

**అఖండ 2' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సీఎం రేవంత్**
**ఈ నెల 28న ఘనంగా జరగనున్న వేడుక**
**షూటింగ్ బిజీ వల్ల రాలేకపోతున్న అల్లు అర్జున్**
**డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల**
**డిసెంబర్ 4న ప్రీమియర్ షోలకు ప్లాన్ చేస్తున్న నిర్మాతలు**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది. ఈ వేడుకను చాలా గ్రాండ్‌గా నిర్వహించేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను కూడా మరో అతిథిగా ఆహ్వానించినట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా షూటింగ్‌లో బిజీగా ఉ ండటంతో ఈవెంట్‌కు రాలేకపోతున్నారని తెలిసింది. సినిమా విడుదలయ్యాక జరిగే సక్సెస్ మీట్‌లో బన్నీ పాల్గొనే అవకాశం ఉందని అంటున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ అచంట, గోపీ అచంట నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, 'జాజికాయ జాజికాయ' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు, డిసెంబర్ 4వ తేదీ రాత్రి నుంచే పెయిడ్ ప్రీమియర్ షోలు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం చిత్ర బృందం ఎదురుచూస్తోంది.

# కాంగ్రెస్‌కు ఓటేసి నన్నెందుకు అడుగుతావ్?: నెటిజన్‌కు కేటీఆర్ సమాధానం

**ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపుపై నెటిజన్ ఆవేదన**
**అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ కేటీఆర్‌కు విజ్ఞప్తి**
**కాంగ్రెస్‌కు ఓటేశానని చెప్పడంతో కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు**
**కాంగ్రెస్ పార్టీనే అడగాలి కదా అని వ్యాఖ్య**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

తెలంగాణలో పెరిగిన ఆర్టీసీ బస్సు ఛార్జీలపై ఓ నెటిజన్ చేసిన పోస్టుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికరంగా స్పందించారు. "అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేశాను, కానీ మీరు ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలి" అని కోరిన నెటిజన్‌కు.. "మీరు ఓటు వేసింది కాంగ్రెస్ పార్టీకి అయినప్పుడు, ఈ ప్రశ్నకు సమాధానం కూడా వాళ్లనే అడగాలి కదా?" అంటూ కేటీఆర్ బదులిచ్చారు.

పటాన్‌చెరు నుంచి డీఎల్ఎఫ్ వరకు నడిచే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు ఛార్జీని రూ. 30 నుంచి రూ. 45కు పెంచారని, ఇది తమ లాంటి రోజువారీ ప్రయాణికులకు భారంగా మారిందని ఓ నెటిజన్ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వ తీరును నిలదీయాలని కేటీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరాడు. తాను అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌కు ఓటు వేశానని, కానీ ఇంత భారీగా ఛార్జీలు పెంచడం సరికాదని ఆ పోస్టులో పేర్కొన్నాడు.

ఈ పోస్టుపై స్పందించిన కేటీఆర్, "మీరు చెప్పినట్టు నిజంగా కాంగ్రెస్‌కే ఓటేసి ఉంటే, ఈ ప్రశ్నకు సమాధానం కూడా కాంగ్రెస్ పార్టీనే అడగాలి కదా?" అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ, ప్రజా సమస్య కాబట్టి బస్సు ఛార్జీల పెంపుపై తాము తప్పకుండా గళం విప్పుతామని హామీ ఇచ్చారు.

గత అక్టోబర్‌లో టీజీఎస్‌ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచిన విషయం తెలిసిందే. కాగా, కేటీఆర్ పోస్టుపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. కొందరు నెటిజన్లు ఛార్జీల పెంపును విమర్శిస్తుండగా, మరికొందరు కాంగ్రెస్‌కు ఓటు వేసి బీఆర్ఎస్‌ను ప్రశ్నించడం ఏంటని కామెంట్లు చేస్తున్నారు.

# పట్టించింది భార్య కాదు ఐ బొమ్మ రవి ఎలా దొరికాడో బయటపెట్టిన పోలీసులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

ఐబొమ్మ రవి దొరకడానికి కారణం అతని భార్య కాదని పోలీసులు స్పష్టం చేశారు. స్నేహితుడు నిఖిల్ ద్వారా ఐబొమ్మ రవిని పోలీసులు ట్రాప్ చేశారు.

ఐ బొమ్మ, బప్పమ్ మూవీ పోస్టర్లను రవి స్నేహితుడు నిఖిల్ తయారు చేస్తున్నాడని అడిషనల్ సీపీ శ్రీనివాసులు తెలిపారు. గేమింగ్, బెట్టింగ్ యాప్ ప్రకటనల ద్వారా డబ్బులు వచ్చేవని, ఆ డబ్బును యాడ్ బుల్ అనే కంపెనీకి రవి మళ్లించాడని చెప్పారు. యాడ్ బుల్ కంపెనీ రవికి చెందినదేనని, ఈ కంపెనీకి డాలర్ల రూపంలో డబ్బు వస్తుందని అడిషనల్ సీపీ శ్రీనివాసులు బయటపెట్టారు. రవిని అతని భార్య పట్టించిందనే వార్తల్లో వాస్తవం లేదని, పూర్తిగా తప్పుడు ప్రచారమని ఆయన స్పష్టం చేశారు.

ఐబొమ్మ రవి పైరసీ కేసుపై అడిషనల్ సీపీ శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐబొమ్మ డొమైన్?ను Njila అనే కంపెనీలో రవి రిజిస్టర్ చేశాడని, మరో కంపెనీ నుంచి హోస్ట్ చేస్తున్నాడని ఆయన చెప్పారు. కంటెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఐబొమ్మ, బప్పం ద్వారా సినిమాలు పోస్ట్ చేస్తున్నాడని తెలిపారు. బప్పం, ఐబొమ్మ వెబ్ సాఫ్ట్?వేర్?లో రీ డైరెక్ట్ స్క్రిప్ట్?ను రాశారని.. రీడైరెక్ట్ ద్వారా గేమింగ్, బెట్టింగ్ వెబ్ సైట్లకు వెళుతుందని వివరించారు. అక్కడ బెట్టింగ్, గేమింగ్ సైట్ల యాడ్స్?లను యాడ్ క్యాష్, యాడ్ స్టార్ అనే కంనీలు మేనేజ్ చేస్తున్నాయని ఏసీపీ శ్రీనివాసులు చెప్పారు. బెట్టింగ్ సైట్లు యాడ్స్ డిస్ ప్లే చేయడం ద్వారా వచ్చే డబ్బు యు ఎస్ డి టి ద్వారా డబ్బు ఇమంది రవికి చేరుతున్నాయని తెలిపారు.

ఐబొమ్మ వెబ్ సైట్ సూత్రధారి ఇమ్మడి రవి ఐదు రోజుల పోలీసు కస్టడీ విచారణ సోమవారంతో ముగిసిన సంగతి తెలిసిందే. సీసీఎస్ సైబర్ క్రైం పోలీసులు ఐదు రోజుల పాటు రవి ఆర్థిక లావాదేవీలు, పైరసీ నెట్‌వర్క్, సాంకేతిక కార్యకలాపాలు వంటి అంశాలపై విచారించారు. రవి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ద్వారా జరిగిన డబ్బు మార్పిడి, విదేశీ కరెన్సీ బదిలీలపై లోతుగా దర్యాప్తు చేశారు. రవికి చెందిన వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ.30 కోట్లకు పైగా లావాదేవీలు గుర్తించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పైరసీ ద్వారా గత ఐదేండ్లలో 100 కోట్ల రూపాయల వరకు రవికి ఆదాయం వచ్చినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు.

పోలీసుల విచారణలో రవి టెలిగ్రాం యాప్ ద్వారా సినిమాలను కొనుగోలు చేసి, వాటిని ఐబొమ్మ సైట్?లో రిలీజ్ చేస్తున్నట్లు బయటపడింది. సైట్‌లో సినిమా క్లిక్ చేయగానే యూజర్లను మ్యాట్రిమోని, బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు మళ్లించేలా 15కు పైగా యాడ్ నెట్‌వర్క్‌లనువి లింక్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. మన దేశంలోని ఐడీఎఫ్‌సీ బ్యాంక్ ద్వారా వచ్చిన డబ్బును రవి క్రిప్టో కరెన్సీగా మార్చి విదేశాలకు పంపినట్లు సమాచారం.




# కన్న తల్లిదండ్రులకు కన్నీళ్లు వస్తే తట్టుకోగలరా?

## "పుట్టించిన తల్లి తండ్రులు - పెంచి పోషించే పాలకులు" : చుంచు కుమార్

పెరిగిన పాపం పిల్లలదే -పరాయి పెళ్లి పాయనమే!"
పిల్లలను అల్లారుముద్దులుగా, నిద్ర ముంచుకునే వేళ తలసరి కథలు
చెప్పుతూ, జ్వరం వచ్చినా రాత్రంతా మెలకువగా కాపలా కాస్తూ,
తాము తినకపోయినాపిల్లలు తినాలి,
తాము కష్టపడినాపిల్లలు నవ్వాలి,
తాము ఏడ్చినాపిల్లలు విజయవంతం కావాలి,
అన్న త్యాగాలతో పెంచిన తల్లిదండ్రుల గుండె నొప్పిని చూపించినందుకే
ఈ వీడియో ఈ లోకమంతా హృదయాలను కదిలిస్తోంది.
పెంచిన తల్లిదండ్రులు %-% ఒంటరిగా పెళ్లి చేసుకునే పిల్లలు
అది తప్పు కాదు – కానీ 'వారిని విడిచి వెళ్లిపోవడమే తప్పు' అని
ఎవరైనా ఆలోచించారా?లిలి
వేమన చెప్పినట్లే
"తల్లిని విడిచిన మట్టి ం దాగదు గానీ గడ్డిబీ
తండ్రిని మోసిన భూమి ం నీతి విడిచి నడిచె?"
పుట్టిన పిల్లల అభివృద్ధి కోసం వాళ్ళు గొప్ప గొప్ప స్థాయిలో ఉండడం
కోసం కాయ కష్టాలు పడి చదివిస్తే
డాక్టర్ అవుతారు ఇంజనీర్ అవుతారు పోలీస్ అవుతారు కలెక్టర్ అవుతారు
కానీ ఒక నిజం మాత్రం కడుపులో నుండి బయటకు చెప్పారు..?

**నివాస్ న్యూస్ నవంబర్ 25 హైదరాబాద్ ప్రతినిధి:**

శ్రీ శ్రీ చెప్పినట్లే
"మనిషి కొడుకు మనిషే కదా
కానీ మనసు మారినపుడు
మట్టిలో పుడదా, మట్టిలో కలిసిపోదా?"
తల్లిదండ్రుల్ని దూరం పెట్టి ప్రేమించడం గొప్ప కాదు.
తల్లిదండ్రుల ప్రేమను కాపాడుకుంటూ ఒప్పించుకుని పెళ్లి చేసుకోవడం గొప్పతనం
అదే సమాజంలో చూడడానికి విలువలు కూడిన ప్రత్యేక అనుబంధం .
ప్రతి ఆడపిల్లకు, ప్రతి అబ్బాయికి ఈ సందేశం
ప్రేమ పెళ్లి తప్పు కాదు తప్పుకాదు!
కానీ – ఆ తల్లిదండ్రులను మదిలో ఒప్పించుకోవడమే గొప్ప..!
తల్లిదండ్రులను బాధపెట్టే ప్రేమ
ఎప్పుడూ ఆనందం ఇవ్వదు.
జీవితంలో మీరు చేసే ప్రతి పని
ఒక్కసారి ఆలోచించండి
"ఇదే విషయం నేను అమ్మ నాన్నకి సూటిగా చెప్పగలననా?"
అసలు ప్రశ్న అది.
బిడ్డను మోసిన కడుపు చెబుతుంది !
బిడ్డను మోసిన చేతులు చెబుతాయి!
వేమన గారే హెచ్చరించారు
"తల్లిదండ్రుల పేగు రుణము తీర్చలేనిది రెక్కలైనా
వారిని వదలి వెడలిన వాడు ం
వెన్నెలకు నీడైనా ఉండదు!"
మనిషి మనిషిగా పుట్టిన ప్రతి జన్మకు ఈ వీడియో అంకితం..!
ఎందుకంటే
ఈ వీడియో చూపింది సత్యం.
సత్యం కడుపునొప్పి పెడుతుంది
కానీ కంటినీళ్లు తెప్పిస్తుంది.
ప్రతి పిల్ల హృదయంలో గిలిగింత పెట్టింది
"నా తల్లిదండ్రులకి నేనేమి చేస్తున్నాను?" అని.
ఈ వీడియో సృష్టించిన ఎడిటర్‌కి
ఈ భావాలను వినిపించిన మిత్రబృందానికి
మనస్ఫూర్తిగా వందనాలు.
తల్లిదండ్రులు దేవుళ్లు కాదు
దేవతలకంటే ఎక్కువ...! సాక్షాత్తు ఋగ్వేదమే చెప్పింది.

వాళ్లను పెంచడానికి తల్లిదండ్రులు చేసిన త్యాగానికి ఎలాంటి ఉద్యోగం,
ఎలాంటి డిగ్రీ, ఎలాంటి లవ్ స్టోరీ సరిపోదు.
ఈ 20 -25 సంవత్సరాల తల్లిదండ్రుల మాటునున్న చెమటు
కంటతడి
బాధ
నిద్రలేని రాత్రులు
పెరిగిన పిల్లలు ఒక్క క్షణం ఆలోచిస్తే
ఈ దుస్థితి ఎక్కడా రాదు.
ముక్కు ముఖం తెలియని నెలరోజుల పరిచయమే
జీవితం మొత్తం మార్చేస్తుందా?లిలి
ప్రేమకు నెల
ఆరు నెలలు
ఒక్క సంవత్సరం దానికోసం కన్న తల్లిదండ్రులను వదిలేసుకుంటారా..?
అంత చిన్న పరిచయం కోసం
20 ఏళ్ల బంధాన్ని తెంచేస్తారా?
ఈ ప్రశ్న
పేరు పెట్టలేని బాధ
తల్లిదండ్రుల హృదయాల మీద రాయిలా పడుతుంది.



ప్రేమ చేయండి.
ప్రేమికుని/ప్రేమికురాలిని పెళ్లి చేసుకోండి.
అది తప్పు కాదు.
కానీ
"వారిని ఎంచుకున్నందుకు
వారిని పెంచినవారిని విడిచిపెట్టకండి."
తల్లిదండ్రుల హృదయాలు పగలకుండా
మీ జీవితం పువ్వులా పరిమళించేలాసమాజం మారాలి.
అదే లక్ష్యం.
అదే సందేశం.
అదే మేల్కొలుపు.
చుంచు కుమార్
అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్
రాష్ట్ర అధ్యక్షులు
90443 10999

# హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యం

**నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్**
**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచేందుకు కృషిచేస్తున్నాం**
**మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది**
**మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేష్**

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25**



మంగళగిరి అందరూ రాజ్యాంగం కల్పించిన హక్కులు గురించి మాట్లాడతారు. కానీ బాధ్యతల గురించి ఎవరూ మాట్లాడరు. హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రేపటి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థిని కూర్మాల శ్రీ కనకపుట్లమ్మను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసానికి సదరు విద్యార్థినితో పాటు కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడారు. మంగళగిరి బీఆర్ నగర్ లోని మున్సిపల్ హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్న శ్రీ కనకపుట్లమ్మ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైంది.

నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణకు సీఎం తో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగింది. నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. సీఎం చంద్రబాబునాయుడు , ప్రధాని నరేంద్ర మోదీ కూడా యువశక్తి గురించి మాట్లాడుతున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషిచేస్తున్నాం. అమ్మకు చెప్పకూడని పనులు చేయకూడదని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నిన్నటి విలువల విద్యాసదస్సు కార్యక్రమంలో చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తాం. విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులుగా మారాలి. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ప్రతి ఏడాది స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం. మిమ్మల్ని చూసి మరో పదిమంది విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని మంత్రి అన్నారు. రేపటి మాక్ అసెంబ్లీలో మాకేమైనా సలహాలు, సూచనలు ఇస్తున్నారా అని మంత్రి సరదాగా వ్యాఖ్యానించారు. రేపటి కార్యక్రమానికి సీఎం , స్పీకర్ గ హాజరవుతున్నారని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికకావడం పట్ల చాలా ఆనందంగా ఉందని, ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని విద్యార్థిని పేర్కొన్నారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలో భోజనం బాగుందని తెలిపారు. మంత్రి స్పందిస్తూ.. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుచేస్తామని చెప్పారు.

మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది

ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి 11వ వార్డులో నివాసం ఉండే విద్యార్థిని తండ్రి రాము పుట్టుకతో దివ్యాంగుడు. ట్రై స్కూటీపై కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన ఇద్దరు కుమార్తెలకు తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం అందిందని, తనకు రూ.6వేల పెన్షన్ వస్తోందని విద్యార్థిని తండ్రి రాము తెలిపారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి తన కుటుంబంలా మారిపోయిందని, మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. విద్యార్థిని శ్రీ కనకపుట్లమ్మ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ ను కలవడం పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# వరంగల్ జిల్లాలో నిత్య పెళ్లికూతురు ఘరానా మోసం

**పెళ్లయి కూతురు ఉన్నా, మాట్రిమోని ద్వారా ఇంకో పెళ్లి**
**విషయం బయటపడడంతో 8.5 తులాల బంగారంతో పరారైన మహిళ**

**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 25**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నిమిషకవి ఇందిరా(30) అనే మహిళను మ్యారేజ్ బ్యూరో ద్వారా పెళ్లి చేసుకున్న వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన మట్టపల్లి దేవేందర్ రావు(31) అనే వ్యక్తి రూ.4 లక్షలతో ఘనంగా వివాహ వేడుకలు జరిపించి, మహిళకు 8.5 తులాల బంగారం కానుకగా పెట్టిన వరుడు పెళ్లయిన రెండు రోజులకే మహిళ ప్రవర్తనలో తేడా గమనించి, ఆమె ఫోన్ చెక్ చేసిన దేవేందర్ రావు దీంతో ఆమెకు ముందే పెళ్లయిందని, ఒక కూతురు కూడా ఉందని గుర్తించి, మహిళను నిలదీయగా, పెళ్లయిన మాట వాస్తవమే కానీ విడాకులు తీసుకున్నాని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసిన ఇందిరా ఈ విషయంలో ఇరువురి మధ్య గొడవ జరగగా, ఉదయం లేచే సరికి బంగారం, నగదుతో పారిపోయిన కిలాడి లేడీ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు, మహిళ, ఆమె తల్లిపై కేసు నమోదు చేసిన బాధితుడు ఇందిరా గతంలో కూడా ఇద్దరు, ముగ్గురు యువకులను ఇదే తరహాలో మోసం చేసినట్లు గుర్తించిన పోలీసులు

# సచివాలయంలో జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సీఎం చంద్రబాబు సమీక్ష.



**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 25**

సమీక్షకు హాజరైన మంత్రులు అనగాని సత్యప్రసాద్, వి.అనిత, పి.నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు. కొత్త జిల్లాలు, డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికే అధ్యయనం చేసిన మంత్రుల కమిటీ. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కసరత్తు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

# నేడు తెలంగాణవ్యాప్తంగా వడ్డీలేని రుణాల పంపిణీ.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

రుణాల పంపిణీలో పాల్గొననున్న మంత్రులు,ఎమ్మెల్యేలు. రూ.304కోట్ల వడ్డీలేని రుణాలు విడుదలచేసిన ప్రభుత్వం. 3,57,098 స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో జమ.


# సంక్రాంతి హాలిడేస్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 25**


ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ఖరారు అయ్యాయి జనవరి 10 నుండి జనవరి 18 వరకు 9 రోజులు పాటు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు సంక్రాంతి పండుగ సెలవును అధికారులు ప్రకటించారు జనవరి 19 నుంచి పాఠశాల తిరిగి ప్రారంభమవుతాయి.

# రాయదుర్గం మున్సిపాలిటీని అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం.




అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 25 గ్రేడ్-2 మున్సిపాలిటీ నుంచి గ్రేడ్-1 మున్సిపాలిటీకి అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు. రాయదుర్గం మున్సిపాలిటీ, మున్సిపల్ డైరెక్టర్ ప్రతిపాదనలను ఆమోదించిన ప్రభుత్వం. 2022 నుంచి 2025 వరకు ఆదాయ వివరాల ప్రతిపాదనలపై సంతృప్తి చెందిన ప్రభుత్వం. అప్‌గ్రేడ్ చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం. గ్రేడ్-1 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్‌తో మరిన్ని నిధుల రాకతో అభివృద్ధి చెందనున్న రాయదుర్గం

# ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాలు - అధికారిక నిర్ణయం!




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

సీఎం చంద్రబాబు ఆమోదంతో మూడు కొత్త జిల్లాలు త్వరలో ఏర్పాటు కానున్నాయి:

కొత్త జిల్లాలు:
మార్కాపురం
మదనపల్లె
పోలవరం (రంపచోడవరం కేంద్రంగా)
మొత్తం జిల్లాల సంఖ్య ఇప్పుడు 29కి పెరుగుతుంది.
కొత్త రెవెన్యూ డివిజన్లు (5):
నక్కపల్లి – అనకాపల్లి జిల్లా
అద్దంకి – ప్రకాశం జిల్లా
పీలేరు – మదనపల్లె జిల్లా
బనగానపల్లె – నంద్యాల జిల్లా

మడకశిర – సత్యసాయి జిల్లా
కొత్త మండలాలు:
పెద్దహరివనం – కర్నూలు
ఆదోని మండల విభజనతో కొత్త మండలం

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**




నేటి నుంచి ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం డిసెంబర్? 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్? రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్? 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతారు.? ఈరోజు నుంచి నవంబర్? 30 వరకు కమాండ్ కంట్రోల్? సెంటర్?లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్?బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు.

నవంబర్ 25– తెలంగాణ రైజింగ్? గ్లోబల్? సమిట్? నిర్వహణ ఏర్పాట్లు

సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొంటారు.

నవంబర్ 26 – లాజిస్టిక్స్, ఏర్పాట్లు

సీఎంతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు సంబంధిత అధికారులు.

నవంబర్ 27 – మౌలిక వసతులు, అభివృద్ధి

సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు.

నవంబర్ 28 – విద్య, యువజన సంక్షేమం

సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులు .

సాయంత్రం 6 గంటలకు:

టూరిజం, టెంపుల్? టూరిజం

మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులు

నవంబర్ 29 – వ్యవసాయం, సంక్షేమ విభాగాలు

సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులు.

సాయంత్రం 6 గంటలకు: మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క , మోహమ్మద్ అజరుద్దీన్.

నవంబర్ 30 – ఆరోగ్య రంగం

సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు.

# తిరుమలశ్రీవారి ఆలయం నుండి తిరుచానూరుకు పంచమి సారె.

తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 25పసుపు–కుంకుమ, నూతన వస్త్రాలు, అభరణాలు సారెను అమ్మవారికి పంపిన స్వామివారు.. సారె ఊరేగింపులో పాల్గొన్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు, ఈఓ, అదనపు ఈఓ. అలిపిరి పాదాల మండపం వద్ద సారెకు హారతులిచ్చి.. ఏనుగు అంబారీపై వైభవంగా తిరుచానూరు పసుపు మండపం దాకా సారె ఊరేగింపు. పసుపు మండపం నుంచి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. మంగళ వాయిద్యాల నడుమ సారెను పుష్కరిణి వద్దకు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించిన చైర్మన్, అధికారులు. మధ్యాహ్నం 12:10 గంటలకు కుంభ లగ్నంలో అమ్మవారి పంచమీతీర్థం. పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు అశేష సంఖ్యలో తిరుచానూరు చేరుకున్న భక్తులు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన టీటీడీ / పోలీసు శాఖ.



# అయోధ్యలో చారిత్రక ఘట్టం. ఆలయ శిఖరంపై నేడు ధ్వజారోహణ

**ఆలయ నిర్మాణ పనులు పూర్తయినందుకు గుర్తుగా ఈ కార్యక్రమం**
**ఉత్తర, దక్షిణ భారత వాస్తు శైలుల మేళవింపుతో ఆలయ నిర్మాణం**
**సీతారాముల కల్యాణం జరిగిన ముహూర్తంలోనే ధ్వజారోహణ**
**ప్రధాని పర్యటన నేపథ్యంలో అయోధ్యలో కట్టుదిట్టమైన భద్రత**

**అయోధ్య/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

అయోధ్య రామ మందిర నిర్మాణంలో చివరి ఘట్టానికి రంగం సిద్ధమైంది. ఆలయ నిర్మాణ పనులు పూర్తయినందుకు గుర్తుగా ఈరోజు ఆలయ శిఖరంపై ప్రధాని నరేంద్ర మోదీ కాషాయ ధ్వజాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ చారిత్రక కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆలయ శిఖరంపై ఎగరేసే ఈ పవిత్ర ధ్వజం 10 అడుగుల ఎత్తు, 20 అడుగుల పొడవుతో లంబకోణ త్రిభుజం ఆకారంలో ఉంటుంది. జెండా మధ్యలో రాముడి ప్రతిభకు, ధైర్యానికి చిహ్నంగా సూర్యుడి బొమ్మ, అలాగే ఓం చిహ్నం, దేవ కాంచనం (కోవిదార) వృక్షం బొమ్మలు ఉంటాయి. ఈ ధ్వజం ప్రతిష్ఠ, ఐక్యత, సాంస్కృతిక వారసత్వం, రామరాజ్య ఆదర్శాలకు ప్రతీకగా నిలుస్తుందని పీఎంఓ వివరించింది. ధ్వజారోహణకు ముందు ప్రధాని మోదీ ఆలయ ప్రాంగణంలోని 'సప్త మందిర్'గా పిలిచే మహర్షి వశిష్ఠ, విశ్వామిత్ర, వాల్మీకి, అగస్త్య, దేవీ అహల్య, మాతా శబరి, నిషాద్‌రాజు గుహుని ఆలయాలను సందర్శిస్తారు. అనంతరం శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ, రామ దర్బార్ గర్భ గృహాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. చివరగా రామ లల్లా గర్భ గృహాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం ధ్వజారోహణ తర్వాత అక్కడ జరిగే సభలో ప్రధాని ప్రసంగిస్తారు. ఈ ఆలయ నిర్మాణంలో ఉత్తర, దక్షిణ భారత వాస్తు శైలులను మేళవించడం ఒక విశేషం. ఆలయ శిఖరాన్ని ఉత్తర భారత సంప్రదాయ నగర శైలిలో నిర్మించగా, 800 మీటర్ల చుట్టుకొలత ఉన్న ప్రాకారాన్ని ద్రావిడ శైలిలో నిర్మించారు. ఆలయ



గోడలపై వాల్మీకి రామాయణ ఘట్టాలను 87 రాతి శిల్పాలుగా, భారత సంస్కృతిని 79 కాంస్య రేకులపై చిత్రీకరించారు. ఈ ధ్వజారోహణకు ముహూర్తాన్ని కూడా ప్రత్యేకంగా నిర్ణయించారు. మార్గశిర మాస శుక్ల పక్ష పంచమి నాడు, అభిజిత్ లగ్నంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఇదే శుభ ముహూర్తంలో సీతారాముల కల్యాణం జరిగిందని పండితులు చెబుతున్నారు. ప్రధాని పర్యటనను పురస్కరించుకుని అయోధ్యలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సోమవారం యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు.

# తెలంగాణలో 4 కీలక రహదారుల విస్తరణకు కేంద్రం ఆమోదం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

తెలంగాణలో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.10,034 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు కీలక జాతీయ రహదారుల విస్తరణకు ఆమోదం తెలిపింది.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టులు ఉత్తర తెలంగాణ జిల్లాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు సామాజిక ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి.

మహబూబ్నగర్–గూడెబల్లూర్ (NH167),

ఆర్మూరు–జగిత్యాల (NH63),

జగిత్యాల–మంచిర్యాల (NH63),

జగిత్యాల–కరీంనగర్ (NH563) మార్గాలను విస్తరించనున్నారు.

# ఎన్ టి ఆర్ జిల్లా విజయవాడ బాబోయ్ రేషన్ దొంగలు

**నెంబర్ ప్లేట్ లేకుండా భారీట్రక్ లో రేషన్ తరలింపు..**



**విజయవాడ నివాస్ న్యూస్ నవంబర్ 25**

సీన్ కట్ చేస్తే పటమట పోలిస్టేషన్లో అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం తో భారీ ట్రక్ సీజ్.. ప్రభుత్వ రేషన్ అక్రమంగా తరలిస్తున్న రేషన్ దొంగల్ని కంట్రోల్ చేస్తామని ప్రభుత్వాల మాటలు నీటి మీద తేట లాంటిది.. పటమట పోలీస్ స్టేషన్లో పట్టుబడ్డ అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ బియ్యం లోడ్ లారీ ఎవరిది, దీనిపై మరింత పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..

# డ్యూటీలో మతపరమైన దీక్షలు కుదరవుసెలవు తీసుకోవాల్సిందే తెలంగాణ పోలీసు శాఖ కఠిన ఆదేశాలు

**విధి నిర్వహణలో దీక్షా వస్త్రాలు ధరించవద్దని ఆదేశం**
**నిబంధనలు ఉల్లంఘించిన కంచన్‌బాగ్ ఎస్సైకి మెమో**
**గడ్డం, జుట్టు పెంచడంపైనా నిషేధం**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 25**

తెలంగాణ పోలీసు శాఖ తమ సిబ్బంది మతపరమైన దీక్షలు చేపట్టడంపై కీలక, కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. అయ్యప్ప దీక్ష వంటి మతపరమైన దీక్షల్లో ఉన్నవారు విధి నిర్వహణకు హాజరుకాకూడదని, తప్పనిసరిగా సెలవు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘించి డ్యూటీలో దీక్షా వస్త్రాలతో కనిపించినందుకు సౌత్ ఈస్ట్ జోన్‌కు చెందిన కంచన్‌బాగ్ ఎస్సై కృష్ణకాంత్‌కు ఉన్నతాధికారులు మెమో జారీ చేశారు.

ప్రస్తుతం అయ్యప్ప దీక్షల సీజన్ కావడంతో కానిస్టేబుళ్ల నుంచి ఉన్నతాధికారుల వరకు చాలామంది సిబ్బంది మాల ధరించారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ ఈ కొత్త మార్గదర్శకాలను విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు యూనిఫామ్ లేకుండా నల్ల దుస్తులు, నల్ల కండువాలు ధరించడం, షూస్ లేకుండా తిరగడం వంటివి చేయరాదని హెడ్ ఆఫీస్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అలాగే, పోలీసులు విధుల్లో ఉన్నప్పుడు జుట్టు, గడ్డం పెంచుకోవద్దని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది.

అయితే, మతపరమైన దీక్షలను శాఖ వ్యతిరేకించడం లేదని, క్రమశిక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీక్ష చేపట్టాలనుకునే వారు ముందస్తుగా అనుమతి తీసుకుంటే రెండు నెలల వరకు సెలవులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీక్షలో ఉంటూ విధులకు హాజరుకావడం మాత్రం నిబంధనలకు విరుద్ధమని తేల్చిచెప్పారు.

# గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారు.



**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 25**

2027 జూల్కై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణ. ముందస్తుగా గోదావరి పుష్కరాల కోసం నిధులు కేటాయించిన కేంద్రం. ఇప్పటికే పుష్కరాల కోసం రూ.100 కోట్లను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కోసం రాజమండ్రి రైల్వేస్టేషన్‌కు రూ.271.43 కోట్లు కేటాయిస్తూ తాజాగా రైలేశాఖ నిర్ణయం.

# వేములవాడ ఎమ్మెల్యే, సిరిసిల్ల కలెక్టర్‌కు తప్పిన ప్రమాదం.



**సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 25**

వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలిం0న ఆది శ్రీనివాస్, కలెక్టర్.. ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరీమా అగర్వాల్ పరిశీలిస్తుండగా కుంగిన ఫ్లోరింగ్.. తప్పిన ప్రమాదం..!!